# పత్రికా ప్రకటన

**తేది:11.11.2022**

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఘనంగా జాతీయ విద్యా దినోత్సవం/మైనారిటీ సంక్షేమ దినోత్సవాన్ని నిర్వహించారు. శుక్రవారం వర్శిటీ ఎడ్యుకేషన్ విభాగం ఆధ్వర్యంలో భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖా మంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ గారి జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ, రెక్టార్ ఆచార్య టి.అనురాధ, ఎడ్యుకేషన్ డీన్ ఆచార్య డి.శ్రీనివాస్ కుమార్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ డా.ఎ.కె.వేణుగోపాల్ రెడ్డి గారు తమ శుభాకాంక్షలను తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వర్శిటీ వైస్–ఛాన్సలర్ ఆచార్య తుమ్మల రామకృష్ణ గారు మాట్లాడుతూ... ప్రధానంగా భారతరత్న డా.అబుల్ కలామ్ ఆజాద్ గారు భారతీయ విద్యా వ్యవస్థకు చేసిన సేవలను కొనియాడారు. రోమన్ చక్రవర్తుల గురించి వారి విద్యా విధానాల గురించి ప్రస్తావిస్తూ భారతీయ విద్యా విధానానికి ఇతిహాస కాలం నుండి ప్రత్యేకమైన స్థానం ఉందని అభిప్రాయపడ్డారు. విద్య పొందడం ద్వారా మానవుల్లో నిరాడంబరత, సహనశీలత మరియు విశేషమైన వ్యక్తిత్వాన్ని అలవర్చుకుంటారని తెలిపారు. తద్వారా మానవుల్లోని కులమత, ప్రాంతీయ, ఇతర సంకుచిత భావాలను విద్య పొందటం ద్వారా వదిలిపెట్టాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా విద్యా దినోత్సవంతో పాటు మైనారిటీల సంక్షేమ దినోత్సవాన్ని కూడా జరుపుకోవటం మరింత సంతోషంగా ఉందని అన్నారు.

వర్శిటీ రెక్టార్ ఆచార్య టి.అనురాధ గారు మాట్లాడుతూ... ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు ప్రాధాన్యతను మరియు నాలుగో సంవత్సరంలో ఇండస్ట్రియల్ ఇంటర్న్‌షిప్‌కు గల ప్రాధాన్యతను తెలిపారు.

ఆచార్య డి.శ్రీనివాస్ కుమార్ గారు మాట్లాడుతూ... నూతన జాతీయ విద్యా విధానం–2020కి గల ప్రాధాన్యతను మరియు ఈ విధానం అమలు వలన కలిగే ప్రయోజనాలను ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో ఆచార్య డి.వి.శ్రవణ్ కుమార్, ఆచార్య జె.వి.సత్యవాణి, ఆచార్య ఆర్.యశోద, డా.బి.శ్రీనివాస్, డా.జి.మారియప్పన్, డా.వి.సరస్వతి, డా.పి.మురళీకృష్ణారెడ్డి, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

బి.ఎడ్ విద్యార్థులు శ్రీ అమర్‌నాథ్ కార్యక్రమానికి స్వాగతం పలుకగా.. శ్రీ సిసిల్ వందన సమర్పణ చేశారు.

**– డా.ఎమ్.ఎస్.దుర్గాప్రవీణ్, పిఆర్ఓ, ద్రావిడ విశ్వవిద్యాలయం, కుప్పం**




శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్




శ్రీ వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి
ముఖ్యమంత్రి, ఆంధ్రప్రదేశ్

